కథానిక

డిటెక్టివ్ దీనాలాపం

సుకుమార్

నేను క్షుద్రమైన (నూరు నయా పైసాల) తెలుగువాడిని. ముచ్చటగా నా తలి దండ్రులు నాకు పెట్టినపేరు విశ్వేశ్వరరావు. చెప్పొచ్చేదేమిటంటే ఆంధ్రదేశంలో నేనొక రచయిత చేతిలో పడ్డాను. ఆయన అమాంతం నాపేరు మార్చేసి, నన్నొక 'డిటెక్టివ్' గా రూపొందించాడు. నాపేరు ఇప్పుడు "ప్రఖ్యాత డిటెక్టివ్ దౌర్భాగ్య!"

"నేను డిటెక్టివ్ ను ఏమిటి నామొహం?" అన్నాను.

"నోరు మూసుకుని చచ్చినట్టుపడి వుండు. నీకెందుకు - నీకు పేరు తీసుకొచ్చే బాధ్యతలేనాది!" అని నోరు నొక్కేశాడు రచయిత.

"మనదేశంలో డిటెక్టివ్‌లు పేరు గదా!" అనబోయాను.

"నోరు మూసుకోమంటే నీక్కాదూ?" అని కోప్పడ్డాడు. రచయిత.

ఇంత డిటెక్టివ్‌నూ ఆయన చేతిలో కీలు బొమ్మనై పోయాను!

ఆనాటినుంచీ ఆయన నా చేత చిత్రవిచిత్రమైన పనులు చేయించ సాగాడు. ఎట్లా జరిగాయో బ్రహ్మరుద్రులు కూడా పోల్చుకోలేని హత్యలను, నాచేత పరిశోధనలు చేయించి (ఒక్కొక్కప్పుడు, చేయించకుండానే) హంతకులను ఇట్టే పట్టించాడు! (అందు కాయనకు కొంతవరకూ పృష్ఠిత చెప్పుడు తప్పదు) 'దౌర్భాగ్య పరిశోధనలు' అంటే ప్రజలంతా ('అంతా' కాదులెండి) ఆదరించేట్టు చేశాడు. నా పేరు మీదుగా ఆయనా, అంతకంటే ఆయన రచనను అచ్చునేసినవాళ్లూ బాగుపడ్డారు. ధన్యవాదాలకు గురైనది నేను!

అంతవరకూ బాగానే వుందనుకుంగాం. ఐతే కొన్ని కొన్ని విషయాలు నాకు నచ్చలేదు. ఆయనతో చెప్పాను.

"ఈసారి నోరెత్తావంటే కాల్చి పారేస్తాను" అన్నాడు నా పిస్టలే నాకేసి చూపిస్తూ. ఏడుపు మొఖం పెట్టి నోరుమూసేసుకున్నాను.

ఆ రచయిత నాకు పెద్ద చిరాకులు అంటించాడు. అబ్బ! అవి వుండగా అన్దంలో నా మొహం చూసుకోవాలంటే నాకే భయం వేస్తుంది! "నిన్ను" ఇంతవాడినీ, అంతవాడినీ, బ్లాక్ హోమ్స్ అంతవాడినీ చేసి పారేస్తాను" అన్నాడు రచయిత) నాకోసం పైపు ఎప్పుడూ వుంటుంది. (అది వెలిగించటం ఎట్లాగో నాకు సరిద్దా ఇప్పటికీ తెలీదు) పైపు వున్నా నేను వుండి వుండి 'చార్‌మినార్' సిగరెట్లు కాలుస్తాను. (ఒక్కొక్కప్పుడు నాకు కేసులుండవు. మరీ అవస్థలో వుంటానుట!) నాకో ఆస్టిన్, లాంబ్రెట్టానో-ఏదో ఒకటి వుంటుంది. (ఆస్టిన్ అంటే పర్వతంకాదు. అది ఒక కారు. ఈ సంగతి పాఠకులకు చాలామందికి తెలియదుట. అవునుమరి, 'ఆస్టిన్ ఎక్కాడు' అంటే ఏం తెలుస్తుంది?) లాంబ్రెట్టా అంటే మోటారుసైకిలు లాగావుం. అది ఎప్పుడూ గంటకుపోనీ 75 మైళ్ళ వేగంలోనన్నా పోలేదు. ఆ యన మాత్రం నూరుమైళ్ళ వేగంలో నేను దాన్ని నడపమన్నట్లు రాసిపారేశాడు! నేను ఒక్కొక్కప్పుడు ఎయిర్‌కండిషన్డ్ గదిలో కూచుని ఫాను వేసుకుని గోల్డ్‌ఫ్లాక్ సిగరెట్ కాలుస్తూ కిటికీలోంచి చూస్తూవుంటానుట! (ఇదేమిటో నాకు అర్థం కాలేదు)

బెలిఛోస్‌లకు 'డయల్ సిస్టమ్' లేని ఒక వూళ్లో ఖానీ జరిగిందనుకోండి. నేను అక్కడికి వెళ్ళానను కోండి. అదీ యిదీ చూసి, వెంటనే పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కో, నా కార్యదర్శికో 'డయల్' చేస్తానుట! (డయల్ ఎట్లా చేస్తానను కుంటాడో!)

నాకో కార్యదర్శి. ఆమె నవనవలాడుతూ దబ్బపండల్లే వుంటుందట. ఆమె నాకు ఏ పనుతుంతో తెలీదు. నాదగ్గరనుండి ఏంపని చేస్తుందోకూడా నాకు తెలిదు. (సాధారణంగా ఆమెకు ఏమీ పనేవుండదు) ఆమెను నేను ప్రేమించడం లేదు. ఐతే, అప్పుడప్పుడు (అప్పుడప్పుడేం ఖర్మ-చాలా సార్లు) ఆమెను నారెండు చేతుల్లోనూ తీసుకుని, గట్టిగా ముద్దు పెట్టుకుంటూ వుంటానుట! (ఆమె ఏమీ అనదు. ఆమె కూడా నన్ను ప్రేమించటం లాంటివి ఏమీ చెయ్యటం లేదని ఘంటా పథంగా చెప్పగలను)

ఒక ఓవర్‌కోటు ఎప్పుడూ నన్ను అంటిపెట్టుకుంటూ వుంటుంది- పగలూ రాత్రీ కూడా! కొన్ని రాత్రులు దాంతోనే నిద్రపోతాను. అర్థరాత్రం, సుధ్యాన్నం పన్నెండు గంటల ప్రాంతాన, బయట గాలిలేక ఉక్కపోస్తున్నప్పుడన్నా సరే, దాన్ని నేను విప్పను!

అన్నిటికంటే నాకు చిరాకు కలిగించే విషయం ఏమిటంటే - ఆయన అన్ని వస్తువులకూ కంపెనీ పేర్లుపెట్టి రాయటం! (నేనుచాలా పరిశోధించి చూశాను. ఆయన ఆ కంపెనీలకు ఏ కోశానా ఏజెంటుకాదు!) నా కాళ్ళకు 'బాటా' చెప్పులుంటాయి. చేతికి 'మెకెరినా' గడియారం వుంటుంది. నా కలం 'పార్కర్' ఇట్లాగే అన్నీనూ. ఒకనాడు నాకు ఛలేకోపం వచ్చింది.

"మామూలుగా నాకాళ్ళ బూట్లు చప్పుడు అని రాయరాదా - 'బాటా బూట్ల ధ్వని' అని ఎందుకు రాస్తావు ఆకంపెనీ ఏజెంటల్లే! లేక ఆకంపెనీ బూట్ల ధ్వనిలో ప్రత్యేకత ఏమన్నా నీకు వినిపించిందా?" అని అడిగేశాను. ఆయన వినిపించుకోలేదు. ఏం చెయ్యను?...నాకు కోపం వచ్చిందంటే రామూ సురి?...పోనీ మీరే చూడండి - ఈ క్రిందిపేరా ఎట్లా రాశాడో—

"డిటెక్టివ్ దౌర్భాగ్య ఎవరెస్టు హోటల్లో అప్పుడే ట్రేస్ కాఫీతాగి, స్టిక్ ఎక్స్‌ప్రెస్, సిగరెట్టును, విక్కోఆర్గిపుల్లతో వెలిగించాడు. ప్రక్కనే ఇన్‌స్పెక్టరు 'ధనుర్భాణ్' కూచున్నాడు. ఆయన వంటికి పూసుకున్న కాంతాసెంటు పరిమళ సౌరభాలతో గదంతా వ్యాపిస్తున్నది. అంబికా నూటులోనూ, గోవిందరాజులు కొట్లో అప్పుడే కొన్న బంగారు వుంగరం తళతళల్లోనూ ఆయన అందంగా కనిపిస్తున్నాడు..."

ఆ సమయంలో ఆయన అందంగా కనపడాల్సిన అవసరం ఏమిటో నా కర్థంకాలేదు. ఆయన వెళ్ళి చూపులకు రాలేదు. ఒక కేసు పరిశోధించే విషయంలో వచ్చాడు. ఆ సమయంలో ఆయన అంబికానూటులో వున్నాట్ట! ఆయన పేరు 'ధనుర్భాణ్'. (ధనుస్సూ బాణమూనూ-అగ్నిపిప్పల్లాగా.)

అన్ని కేసులూ నేను చిత్రంగా పరిశోధిస్తున్నాను. పరిశోధన అంత వుండకపోయినా, ఆఖరుకు హంతకుడిని మాత్రం పట్టి ఇచ్చేస్తాను. (ఆ సమయంలో మాత్రం నిర్మొహమాటంగా నా కార్యదర్శిని నేను కావలించుకోవాల్సిందే!)

ఇట్లాగుంది నా బ్రతుకు. చాలా గుంది నన్ను విసర్చిస్తున్నారు. ఏం చెయ్యను చెప్పండి. నేనో దౌర్భాగ్యుడిని! (ఎంచి ఎంచి ఆ పేరు సరిగా నాకు పెట్టాడు మా ఆయన. దౌర్భాగ్యరాడో; మూర్ఖో అన్నా తెలుగు దనం వుందని సంతోషించేవాడిని. కాదుట-"ధౌర్భాగ్య." ఒక్కొక్కప్పుడు అచ్చులో 'ధౌర్భాగ్' అని పడుతూ వుంటుంది. అది నా పేరు లేండి.)

నా అవస్థంతా మీతో ఏదో కొద్దిగా చెప్పుకున్నాను. అంతా చెప్పాలంటే 'భారతం' అంత అవుతుంది. ఇరవై ముప్పయి పుస్తకాలు కూడా వస్తుందేమో చెప్పలేను. ఇది నా జీవితం! మొత్తానికి ఆయన, ముందు నన్ను ఒక 'పెనిటెన్షియరీ' లో పారేసి, కీలుబొమ్మగా ఆడిస్తున్నాడు! అవును మరి- ఆయనో పెద్దరచయితగా!

ఇట్లా రాసినందుకు ఆయన నన్ను ఈసారి తప్పక కాల్చిపారేస్తాడు. అదే నయం లెద్దురూ - నిజంగా కాల్చిపారేస్తే అంతకన్న ఆనందం ఏముంది?

ఎక్కడ

"ఉదయభాను"

ఏ సుందర లోకాలను
ఈ కన్నులు వెదుకుతుంట?
ఏ సుమచిర స్వప్నాలకు
యితను నిద్ర పోవుచుంట?
ఏ వున్నత శిఖరాలను
ఈ లోయలు చూపించెను?
ఎంత మబ్బునుండు జల్లి
ఈ రాళులు పాలించిరి?
ఏ మహా ప్రళయానికి
ఈ నిశ్శబ్దం నిండివుంది?
ఏఅన్యాయం లేని ఎక్కడ
ఈ జనం బ్రతుకుతుంది?
ఎప్పుడు పేదవాడి వాడి
పలుకు విన్పించును ఖంగున?

ఇంజనీర్ల అవకతవకలు, - రాజకీయ నాయకుల వత్తిడి

సూళ్ళూరుపేట వరదలలో కాళంగి ప్రాజెక్టు గల్లంతు కావడానికి కారణాలు

కాళంగి ప్రాజెక్టు కాళహస్తికి ఆగ్నేయంగా 11 మైళ్ళదూరంలో కండ్లూరు అనే గ్రామంవద్ద కాళంగి నదికి నిర్మించబడింది.

ఈ ప్రాజెక్టు నిర్మిస్తే ఆ ప్రాంతాలకు నీటిసారుదల సౌకర్యాలు సమకూర్చవచ్చని 1936సంవత్సరంలో శ్రీ బాలగంగయ్య, శ్రీ వేణు, శ్రీ వెంకటప్పయ్యగార్లు కట్టించి ఒక ప్లాను తయారుచేసి ప్రజలముందుపెట్టి కార్యసఫలతకు ఆందోళన సాగించారు. కమ్యూనిస్టులు ప్లాను తయారు చేశారుకాబట్టి (కాంగ్రెసు అధికారానికి వచ్చినతర్వాత) తాము దాన్ని నిర్మిస్తే వారికి పలుకబడి హెచ్చిపోతుందనే భయంకొద్దీ ఎప్పటికప్పుడు ఏవో ఆర్థిక ఇబ్బందులు

మధుర స్మృతులు

"సత్యం"

హేమంతమా నీవు
గడచిపోయావు!
నీ మధుర స్మృతినే
విడచి మనగలన!
విహరించుమా హేమ
సీమా విహారి!
నామనో వీధిలో
మరొకసారి!

♦ ♦ ♦

పసిడి కానుపుగన్న
బాలింత భూదేవి
ఇనుని గని తలవాల్చి
హిమదుకూలము దాల్చె!
తన కరమ్ముల వేడి
తరిగిపోయెనో యంచు
తన హయమ్ములు వేగ
మును వీడునో యంచు
అల్లనల్లన వచ్చు
అరుణ భాస్కరుని దీప్తి పుంజములలోన
పందెములు పూచుకొని
పంటకట్టల గొట్ట
జలజలమ్మని రాలు
అలలలో లేను జాలు
రతనాల రాసులే
నిండురా కల్లమున
మితిలేని ఆశలే
పండురా ఉల్లమున!
పంటమోపులు తరిగె
సడుగు మోపుగ పెరిగె
నంటిపెట్టిన కరిగె
మింటి అరుణిమ విరిగె
"పదిగంట లయిపోయె
సుదతు లన్నపుమూట
లను తెచ్చుజాడయే
కసరాదు కసరాదు
మనమాట మదనతులు
మరచినారో యేమొ
సరకసలె కొరకవలె"
సను సంతలోననే
నిండు బసవులతోడ
బృంద గోపికలవలె
వచ్చిచేరిరి అచట
వయసు కత్తెలువారు!

పృథు పయోధరభార
మున వచ్చె నొకభామ
మృదుల పేశలరాగ
మును తెచ్చె బింబోష్టి
నును సిగ్గు దొంతరల
కొని వచ్చె నొకరామ
అచ్చర వలే వచ్చె
నా తనూ సేమ!

ప్రేమ ప్రభల ముంచె
నొక యిందు వదన
మందహాసము నించె
నొక కుందరదన
అమృత భాండము తెచ్చె
నొక మంద గమన
ఆకు పెట్టెల నిచ్చె
గజరాజ గమన

♦ ♦ ♦

నెత్తి గంపల దించి
నెఱికురుల సరించి
ఎక పక్కెలులతోడ
నెదురుగా గూర్చుండి
పళ్ళెరమ్మును కడిగి
నడ్డించు వయ్యారి
తనుభంగిమను జూచి
తను మరచె నొకడు!
"అధికమగునే అన్న"
మంచు వారించగా
"ఇంత తినలేని మని
షీ యొక్కమని పేన?"
మేలుమాడుచు తనకు
మిగుల బెట్టనయన్న
మతడెల్లు తినెనొమరి!
ఘర్మజల మొక్కింత
ఘన తాపమున నింక
దూది పింజెల మబ్బు
తున్కలడ్డము రాగ
హాయి హాయిగ నీడ
ననుభవించెడి వారి
ఆనంద జలధి యం
తముగాంచు నెవ్వాడు?
వీచుగాలికి యేమి
తోచెనోగాని మరి
కట్టవచిన కురం
గమువోలె నిలువబడె!
నడి రేయి కడలేచి
యొడలెరుంగక కష్ట
పడువారి పుణ్యమో!
నడుము వాల్చగ నీక
నడివడిగ జేయ నొ
త్తిడిపెట్టు ఖామందు
గడియించు పాపమో
ఎరుగజెప్పుము నాకు
హేమంతమా నీవు!
"నేలు ఒకనిది పదుగు
రేల కష్టించినలె
కాలమును మారవలె
పాలనము మారవలె"
అని శపించు విధాన
రక్తాక్షుడయ్యె రవి!

విజయవాడ పేనేత సప్తాహంలో ఫ్యాషన్ పెరేడ్‌లో బహుమతి పొందిన మహిళలు: వివిధ రాష్ట్రాల మహిళల వస్త్రాలంకరణ విధానం వీరు ప్రదర్శించారు.

విశాలాంధ్ర

చూపుతూ ప్రాజెక్టు నిర్మాణాన్ని బుట్టదాఖలు చేస్తూవచ్చారు.

అప్పట్లో ఆహారోత్పత్తి శాఖవారు ప్లానులు - డిజైన్లు - సాంకేతిక వివరాలు తయారుచేసి పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటువారికి సమర్పించారు. పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు వారు, ఇంజనీర్లు, ప్రాజెక్టు నిర్మాణానికు పక్రమించారు. కాని-ఆహారోత్పత్తిశాఖ ఇంజనీర్లు తయారు చేసిన డిజైన్సు - యెస్టిమేట్సు - పి. డబ్ల్యు. డి ఇంజనీర్లను తలతోక లేకుండా గందర గోళంలో పడవేసినవి. దాంతో "రెడ్డొచ్చె మొదలెట్టు" అన్నట్టు తిరిగి రిజర్వాయర్ డిజైన్లు - యెస్టిమేట్లు ప్రారంభమైనవి. అప్పుడు తేలిందేమంటే రిజర్వాయర్ నిర్మాణానంతరం (1) ఫుల్ రిజర్వాయర్ లెవెల్ (F. R. L) ప్రకారం - డాము 11వేల అడుగుల పొడవున నీరునిలవవు, (2) 11 వేల అడుగుల పొడవున నీరు నిల్వచేసేందుకు ప్రయత్నిస్తే నదీ గర్భంలో డాముపైనే నాలు రైదు అడుగుల నీరు పొరలిపారుతుంది. డాము పొడవునా నీరు నిల్వచేసేందుకు డాము ఎత్తు పెంచవలసివుంది. డాముఎత్తు పెంచినపుడు డాము అడుగుపట్టం (పునాది) వెడల్పు పెంచాలి. పైసంస్కరణలు గావించాలంటే ఆప్లానును నూతనంగాస్పృశించవలసివుంది. ఈ తతంగానికే ఇంకొక ఏడు నెలలు పట్టవచ్చును.

కాబట్టే అధికారులు యథాతథంగా డామునిర్మాణం సాగించారు. ఇందుమూలకంగా - ఆ ప్రాంతీయ గ్రామాలు - బ్రాహ్మణపల్లె, గురుకులవారి కండ్రిగ, సూరమాలు తదితర గ్రామాలకు నీటిపారుదల సౌకర్యాలు లభించవు.

నిర్మాణం ప్రారంభం

ఆహారోత్పత్తి ఇంజనీరు సాంకేతికమైన తప్పిదాన్ని చేయడానికి తెరవెనుక పెద్దగాథవుంది. ఇంజనీర్ల వర్గాలనుండి తెలియవచ్చించేమంటే - డాము పరిశీలన - ప్లానులు - డిజైన్లు తయారీ అంతకు కూడా ఆరునెలల కాలం కేటాయించబడింది. కాని మూడు మాసాలు గడచిందో - లేదో చీఫ్ ఇంజనీరు వద్దనుండి కనీసం వారానికి మూడు హెచ్చరికలైనా వచ్చాయట. "తొందరగా డిజైన్లు ఎస్టిమేట్లు తయారు చేయాలని". ఫర్మానాలు పంపిన రెండు వారాల్లో "ఇహనెలరోజులలో పూర్తి చేయకపోతే మిమ్ములను సస్పెండు చేస్తాము" అనేస్థాయికి వచ్చాయట.

కాళహస్తి తాలూకా ప్రజలకు అతిత్వరలోనే ప్రాజెక్టునట్టి అరచేతిలోనే స్వర్గం చూపగల్గిన ధీరుణ్ణి అని చాటుకొనేందుకు శ్రీ సంజీవరెడ్డి గారు వత్తిడిచేయగా చీఫ్ ఇంజనీరు వారు అలా ఫర్మానాలు జారీచేయాలిసి వచ్చిందని వినికిడి.

చీఫ్ ఇంజనీరువారి ఫర్మానాలు చూచుకొన్న ఆహారోత్పత్తి ఇంజనీరు ఆదరాబాదరాగా ప్లానులు గీయడంలో తప్పుచేశారు. రిజర్వాయరులో నీరు నిల్వుస్థలమంతా పెద్దపెద్ద పొదలతో కీకారణ్యంలాగా వుంటుంది. ఆ ప్రాంతమంతా సర్వే చేసి "లెవెల్స్" తీసి "సబ్ మెరబుల్ ఏరియా (నీళ్లు నిల్వు స్థలం) నిర్ణయించాలంటే బహు కష్టతరమైన పనే. "లెవెల్స్" తీసుకునేందుకు లైనులు కొట్టి పనిచేయాలి. ఈ పనికి ఎక్కువ కాలం పడుతుందికూడాను. కాని చీఫ్ ఇంజనీరు ఫర్మానాలో..... వీటన్నింటికి విసిగి వేసారిన అసిస్టెంటు ఇంజనీరు నది వొడ్డుననే - కాస్త బయలుగావుంటే సర్వేచేసి - "లెవెల్స్" తీసి - అదే "మట్టం" అంతటి భాగానికి అన్వయింపజేసి డిజైన్లు - యెస్టిమేట్లు తయారు చేశారు

ఇక్కడ జరిగిన తప్పేమిటంటే మెట్ట ప్రదేశంలోనే "లెవెల్సు" తీశారు కదా! లోతైన ప్రదేశాలకు కూడా అదే "లెవెల్సు" అన్వయించి లెక్కలు తయారుచేసి రిజర్వాయర్ కెపాసిటీ (ఘనపుటడుగుల్లో) నిర్ణయించారు.

11 వేల అడుగుల పొడవున నిల్చే నీరు 8 వేల అడుగుల వరకే సరిపోతుంది. అయితే డాము ఎత్తు ఎందుకు తగ్గించారు? ఇందులో ఎందుకు తప్పు జరిగిందనే సందేహం రావచ్చును. ఈ ప్రశ్నినే నేను ఒక ఇంజనీరును ప్రశ్నిస్తే "అది ప్లాను తయారుచేసిన ఇంజనీరుకు, బ్రహ్మకు తెలియాలి బాబు" అని అన్నారు.

నదీగర్భంలో 17 అడుగుల లోతులో తెల్లరాయి (కానిరాయి) పడుతుందని - కనుక డాము పునాది 17 అడుగులలోతువరకు చాలని నిర్ణయించారు. పైఅధికార్లు నమ్మికాగి బడ్జెట్టు తేలిందట. ఈ దౌర్భాగ్యం చూడండి. మొదలే 17 అడుగుల పునాది చాలదని - 17 అడుగుల లోతులో పడుతుందన్న తెల్లరాయి పడకపోవడం ఇన్ని సంభవించినా నిర్మాణంలో పునాది 9 అడుగులు మాత్రం వేసి డాము నిర్మించారు.

గత అక్టోబరులో వచ్చిన వరదలకు డామ్ కొట్టుకుపోయింది. అందు మూలకంగా-సూళ్ళూరుపేట ప్రాంతీయులు - దాదాపు మూడు వందల మంది ప్రాణాలు-లక్షలకొలది ఆస్తుల నష్టం - పశునష్టం - సంభవించుట అందరూ యెరిగినదే. కాళంగినదిలో ఎప్పటిలాగు సాఫీగా ప్రవాహం వచ్చివుంటే ఇంతజననష్టం సంభవించేదికాదు. బాగా నిండిన రిజర్వాయరు హఠాత్తుగా తెగి గ్రామాలపై విరుచుకుపడటంవల్ల కొన్నివందలమంది ప్రజలు ప్రాణాలు అర్పించాల్సి వచ్చింది.

పై అధికారులకు వివరాలు చెప్పలేదు,

నదీగర్భంలో డాము పునాది 9 అడుగులు మాత్రమే వేయబడిందని ఎరిగిన స్థానిక ఇంజనీర్లు పై అధికారులకు తెలియపర్చలేదని మాత్రం తెలిసింది. ఏమంటే తామూ అలాంటివి నిత్యం కొన్నిఅయినా చేస్తున్నామని. అవికూడా ఎక్కడ బహిర్గతమవుతాయనేచింతతో యీ గుట్టును దాచేశారని తెలియవచ్చింది.

ఇలాంటి తప్పే సర్వలెన్సు రెగ్యులేటరు (అలుగు) విషయంలో సంభవించింది. అప్పటి ఆహారోత్పత్తి పెక్షన్సు ఇంజనీరు పూహోగానపు లెక్కల ప్రకారం రిజర్వాయర్‌లో 11 వేల అడుగుల పొడవున నీరు నిలిస్తే - నదిలో ప్రవహించు నీరు చాల భాగం రిజర్వాయర్‌లో స్టోర్ (నిల్వ) చేయబడుతుందని-కాన అలుగు హైలెవెల్‌లో వుంచితే సరిపోతుందని వెర్రికలలు కన్నారు. ఇందు మూలకంగా నదిలో ప్రవహించు నీరు రిజర్వాయర్‌లో పూర్తిగా ఆక్రమించి ఎక్కువయినపుడు బయటికి వెళ్ళేందుకు అలుగు సరిగా వుపయోగపడక - వున్నానంటే వున్నానన్నట్లే ధోరణిలో వున్న డాము కాస్తా గల్లంతుఅయిన తర్వాతగాని అలుగుగుండా నీరు ప్రవహించడంలేదు.

నదీగర్భంలో భూమి మట్టం 190 అడుగులు, రెగ్యులేటర్ సిల్ లెవెల్ 212 అడుగులు. అంటే నదీగర్భంలో 22 అడుగులు నీరు నిలిస్తేనే గాని రెగ్యులేటరుకు నీరు అందదు. ఇంతకన్నా తీవ్రమైన మరొకతప్పుజరిగింది. రెగ్యులేటర్ ముందు భాగం మాత్రం (500×600 అడుగులు కల్గినది) రెగ్యులేటర్ సిల్‌లెవెల్‌కన్నా 5, 6 అడుగులు మెట్టగా వుంది. ఆ మెట్ట ప్రదేశాన్ని రెగ్యులేటర్ సిల్ లెవల్‌కు తగ్గించండే రెగ్యులేటరు ద్వారా నీరు వెళ్ళవు. అలా వెళ్ళనిచ్చేందుకు ప్రయత్నిస్తే నదీగర్భంలో దాదాపు 30 అడుగుల నీరు నిలిస్తేనే గాని రెగ్యులేటర్ ద్వారా నీరు వెళ్ళదు. ముసుపు రెండుమాట్లు డాము యిందు మూలకంగానే గల్లంతు అయింది. నదీగర్భంలో మొత్తం నీటినుట్టం F. R. L. (ఫుల్ రిజర్వాయర్ లెవెల్) దాటి 5, 6 అడుగులు పైకివచ్చి - డాము పైమట్టంపై కూడా నీరు పొరలి పారుతున్నా - రెగ్యులేటర్‌లో నీటి చుక్క ప్రవహించలేదు. గత జూన్ నెలలో కాళంగి - ఒకటి రెండుమార్లు చక్కటి అనుభవాలు కల్గిన తెలుపరి - ఆ మెట్ట ప్రదేశాన్ని తీయించారని తెలిసింది.

ఆమెట్ట ప్రదేశాన్ని పూర్తిచేయించినా కూడా గత నెలలో అదేమోటమరలడాము గల్లంతు కావడంమూలంగానునకు తెలియవచ్చేదేమంటే-

1. ఆ నదీగర్భంలో ఆ డిజైను (డాము పద్ధతి) సరియైనది కాదని.

2. ఒకనేళ ఆ పద్ధతి కొంతవరకు పనిచేయకపోతుందా అని ప్రశ్నించినపుడు ఆ పద్ధతిలోకూడా నిక్కితపునాది 17 అడుగులు త్రవ్వక లేదని.

3. కాళంగిరిజర్వాయర్ కంట్రాక్టరు ధనకాంక్షకు లోనైనాడని యీ మూడు కారణాలవల్ల కాళంగి ప్రాజెక్టు మూడుమార్లు గల్లంతు అయిందని ఆ ప్రాంతప్రజలు అనుకుంటున్నారు.

అంజూరు పేపడ్‌డామ్

ఈ రిజర్వాయర్‌లో భాగంగానే రిజర్వాయరుకు రెండుమైళ్ళదూరంలో అంజూరుఅనే గ్రామంవద్ద పికప్ డాము (పిల్లడాము) కట్టారు. మరి ఆ డాము అయితే పత్తాలేకుండా పోయింది. ఈ డాము నిర్మాణంలో చాలచాల గొడవలు జరిగాయని అంటున్నారు. ఆ డాము నిర్మాణం నిర్వహించిన ఒక జూనియర్ ఇంజనీరు కాంట్రాక్టరుతో షరికై వెయ్యి సిమెంటు బస్తాలు దొంగతనంగా నెల్లూరుకు తరలించారని యీవిషయం శ్రీ బలరామిరెడ్డి (యం. పి) గారికి తెలిసి దీనిపై అధికారులకు తెలిపేందుకు ఆయత్తమయ్యారని, ఇంతలోనే ఆ కాంట్రాక్టరు కాళ్లావేళ్లా పడగానే ముగించుకున్నాడని — ఆ కాంట్రాక్టరు నెల్లూరునాసి కాబట్టి ఎ. సి. సుబ్బారెడ్డిగారి చల్లని హస్తం కూడా పని చేసిందని - ఇదంతా బయట పొక్కేసరికి - సదరు కాంట్రాక్టరు పత్తాలేకుండా వుడాయించాడని, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి ద్వారా ఆ జూనియర్ ఇంజనీరును బదిలీ చేయించేటట్లు పన్నాగంపన్నారని, కాని నిష్పక్షపాతియైన- అచ్చటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాస్తా అడ్డుతగిలి ఈ దొంగల ముఠాను ఒక కంట చూచి విడిచిచ్చారని ప్రచారంలో కలదు.

శ్రీ బలరామిరెడ్డిగారికి కూడా ఆ నెల్లూరు కాంట్రాక్టరుపై అంత ఆగ్రహం వచ్చేందుకు కారణం మొదట్లో ఆ డాము టెండర్‌లో తన సోదరుడు శ్రీ వేణురెడ్డిగారికి అడ్డు తగిలి కాంట్రాక్టు సంపాదించాడనే కక్షే నంటున్నారు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు - "ఆ అంతా మనవాళ్ళేలే ఆగు" అని సలహాచెప్పి సద్దుబాటు చేశారట.

ఇంకా - యీ ప్రాజెక్టులో జరిగిన ఒక్కొక్క ఘటన తలచుకొంటుంటే ప్రజాహితం కోరే ప్రతి వ్యక్తి హృదయం తల్లడిల్లి పోతుంది. రిజర్వాయర్‌నుబట్టి డాము, ఆ ప్రక్క బొంతరాయికట్టడం - శ్రీ బలరామిరెడ్డి సయాన సోదరుడు శ్రీ వేణురెడ్డిగారు తన మామగారిని అడ్డుపెట్టుకొని తతంగం సాగిస్తూ - కర్మన్ మెంటు వారి రికార్డు (డాటా) లో స్టాండర్డ్ రేట్ బొంతరాయి కట్టడానికి ఒక యూనిట్‌కు రూ. 22-25 వుంటే బొంతరాయి కట్టడం ముగించి- నూపు రెండెండంటు ఇంనీరు కన్నుండి స్పెషల్ ఆర్డర్లు వేయించుకొని ఒక యూనిట్‌కు రూ. 33 లెక్కన బిల్లు పుచ్చుకున్నాడు.

దక్షిణధ్రువం మీద మంచు మందం: సోవియట్ శాస్త్రజ్ఞుల పరిశోధన

దక్షిణధ్రువపుచుంచుయొక్క సగటు మందమూ, దాని పరిమాణమూ ఇంతవరకు అనుకుంటున్న దానికంటె చాల ఎక్కువగా వున్నాయని ప్రొఫెసర్ ప్యాటర్ షుమ్‌స్కీ అనే సోవియట్ శాస్త్రజ్ఞుని పరిశోధనల వల్ల వెల్లడైంది.

1957వ సంవత్సరంలో దక్షిణధ్రువమండలానికి వెళ్ళిన సోవియట్ పరిశోధనా బృందానికి ప్రొఫెసర్ షుమ్‌స్కీ నాయకత్వం వహించారు. ఇతర పరిశోధనా బృందాలు సేకరించే వివరాలు సోవియట్ అంచనాలను ధృవపరచినట్లయితే, దక్షిణధ్రువంమీది మంచుయొక్క సగటు మందం 1500 మీటర్లు కాకుండా, 2500 మీటర్లుంటుందని భావించవచ్చును అన్నారాయన. ఇంతకు ముందు దక్షిణ ధ్రువపు మంచు పరిమాణం 190 లక్షల ఘనకిలోమీటర్లుంటుందని అంచనా వేయబడింది; దానికి బదులు యిప్పుడు అది సుమారు 3 కోట్ల ఘనకిలోమీటర్లు వుండివుండాలి. (టాస్).

పాక్ నాయకుడు నిష్తర్ మరణం

కరాచీ, ఫిబ్రవరి 14

పాకిస్తాన్ నాయకుడు సర్దార్ అబ్దుల్ రబ్ నిష్తర్ నేటి ఉదయం మరణించారు. ఆయన వయస్సు 59 సంవత్సరాలు.

ఈయన పాక్ ముస్లిమ్‌లీగు అధ్యక్షుడు. పాక్ రాజకీయాలలో పంచి పలుకుబడిగల వ్యక్తి. కొద్దిరోజులుగా రక్తపుపోటులో బాధపడుతూ నేటి ఉదయం మరణించారు.

జ్యోతిశ్రీ

తాలపై సంతకాలు పెట్టారు. కాని 17 అడుగుల లోతు కాదుగదా! 20 అడుగుల లోతులోకూడా రాయి పడలేదు. గల్లు యిసుకమాత్రం కానవచ్చింది. ఈవిధంగా పునాది లోతును నిర్ణయించడంలోనే పెద్ద పొరపాటు జరిగింది.

కొత్త నమూనా ఎక్స్‌పెరిమెంట్

ఇవన్నీ అటుంచి ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇంజనీర్లు ఒక నూతన పంథా అనుకరించారు. నదీగర్భంలో కూడా (అమెరికాపద్ధతిలో) రాక్‌ఫిల్ డాము (Rock Fill Dam)గానిర్మించారు. ముందుమాత్రం 17 అడుగుల లోతులో నుండి 8 అడుగుల వెడల్పుతో కాంక్రీటు గోడ కట్టారు. ఆ గోడ డాము పైభాగానికి పచ్చేసరికి రెండు అడుగుల వెడల్పుకు వస్తుంది. వెనుక ప్రక్క డాము పూర్తిగా గుంతు రాళ్ళు 6"×6" నుండి 2.'0"×2.'0" పైజు రాళ్ళతో నింపుతారు. ఇదీ దీని నిర్మాణ స్వరూపం. ఈ డిజైను స్వరూపం - కాళంగినదికి ఏమాత్రం సరిపడనదైనదిగాదు. ఏలంటే కాళంగినది వర్షాకాలంలో చాలా వుధృతంగా ప్రవహిస్తుంది. నది చాలా లోతైనది. నదీ గర్భంలో డామును పరిశీలించిన సామాన్య వ్యక్తికూడా "యీ డాము నిర్మాణం-నీటి ప్రవాహ వుధృతానికినిల్వదు" అనే అభిప్రాయం చాలా సులభంగా వెలుబుచ్చ కల్గుతారు.

ఈ కారణాలన్నీ త్రోసిపుచ్చి ప్రస్తుత నిర్మాణ స్వరూపాన్ని - సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం. నదీగర్భంలో డాము నిర్మాణంలో 17 అడుగుల వరకు పునాది త్రవ్వవలసివుంది. కాని వాస్తవంలో ఆ మాత్రం పునాదికూడా సరిగా వేయలేదని ఈమధ్యనే బయటపడింది.

వరదలు

గత అక్టోబరు నెలలో పడిన వర్షాలకు వరదలు రావడం - నదీగర్భంలో డాము గంగవాతబడి గల్లంతు అయిన విషయం అందరికీ తెలిసిందే. గల్లంతు అయిన డాము స్థానంలో వుండే డాము కాంక్రీటు పునాది. ఇప్పటి ఇంజనీర్లు కొలిస్తే 9 అడుగులు మాత్రమే పునాదివేయ బడ్డట్టు తేలిందట. ఈ దౌర్భాగ్యం చూడండి. మొదలే 17 అడుగుల పునాది చాలదని - 17 అడుగుల లోతులో పడుతుందన్న తెల్లరాయి పడకపోవడం ఇన్ని సంభవించినా నిర్మాణంలో పునాది 9 అడుగులు మాత్రం వేసి డాము నిర్మించారు.

గత అక్టోబరులో వచ్చిన వరదలకు డామ్ కొట్టుకుపోయింది. అందు మూలకంగా-సూళ్ళూరుపేట ప్రాంతీయులు - దాదాపు మూడు వందల మంది ప్రాణాలు-లక్షలకొలది ఆస్తుల నష్టం - పశునష్టం - సంభవించుట అందరూ యెరిగినదే. కాళంగినదిలో ఎప్పటిలాగు సాఫీగా ప్రవాహం వచ్చివుంటే ఇంతజననష్టం సంభవించేదికాదు. బాగా నిండి